# యోహాను రచన

## క్రీస్తు, దేవుని కుమారుడు

పదాల కూర్పులోనూ, శైలిలోను సువార్త రచనలలో యోహాను పుస్తకం సులభంగా ఉంటుంది. అది ఎంత సులభంగా ఉంటుందంటే, గ్రీకు క్రొత్త నిబంధన ఆరంభ విద్యార్థులకు తర్ఫీదు నివ్వడానికి అది ఉపయోగించబడుతుంది. మరోవైపు, అనేక విధాలుగా నాల్గు రచనల్లో విషయాంశాల్లో, చర్చల్లో ఇది చాలా సంక్షిష్టంగా ఉంటుంది. యిది బహు క్లిష్టమైన పదాలు కలిగియుంటుంది.

యోహాను వివరణ ఒంటిగానే నిలుస్తుంది. గత మూడు సువార్త రచనలు కొద్దిగా నకలుగా కన్పించినా; దీనికి విశేషమైన ప్రస్తావన ఉంది (1:1–18) ప్రత్యేకమైన ఉద్దేశపు ప్రతిపాదన ఉంది (20:30, 31). మొదటి మూడు సువార్త రచనలనుండి యోహాను సువార్త రచన ఎందుకు వ్యత్యాసంగా ఉందో గ్రహించడానికి గాను, అది ఏ పరిస్థితులలో వ్రాయబడిందో మనం గ్రహించాలి.

## యోహాను పుస్తక పరిచయం

**లేఖకుడు**

"యేసు ప్రేమించిన శిష్యుడు," "ఈ సంగతులను గూర్చి సాక్ష్యమిచ్చుచు ఇవి వ్రాసిన శిష్యుడు ఇతడే" అని రచయిత తనను తాను పరిచయం చేసికొన్నాడు (21:20, 24).[1] ఈ శిష్యుడు అపొస్తలుడైన యోహాను అని ఆది క్రైస్తవులు ఒప్పుకున్నారు.[2] ఐరేనియస్, మొదటి మూడు సువార్త రచనలను సూచించిన మీదట, యిలా అన్నాడు: "అటు తరువాత యోహాను, ప్రభువు రొమ్మున ఆనుకొనువాడునైన శిష్యుడు, ఆసియాలోని ఎఫెసులో నివసిస్తుండగా, ఒక సువార్తను కూడా ప్రచురించాడు."[3] ఈ రచనను యోహానుకు ఆరోపించినవారిలో, రెండవ శతాబ్దపు అంతియొకయవాడైన థెయొఫిలా, అలెగ్జాండ్రియా వాడైన క్లెమెంతు; టెర్టూలియన్ (క్రీ.శ. 155-225); ఆరిజిన్; మరియు హిప్పోలిటస్ అనేవారు ఉన్నారు (క్రీ.శ. 170-235).

ఈ తీర్మానంతో అంతరంగ రుజువులు ఏకీభవిస్తున్నాయి.[4] లేఖకుడు యూదుల పండుగలను, యూదుల ఆచారాలను, యూదులకు సమరయులకు మధ్యగల బాంధవ్యాన్ని ఎరిగిన యూదుడు. పైగా, అతడు పాలస్తీనాను గూర్చి సాధారణంగాను, యెరూషలేమును గూర్చి విశేషంగాను ఎరిగిన పాలస్తీనా యూదుడు. తాను వ్రాసిన సంగతులలో

అనేకములైనవాటికి అతడు ప్రత్యక్ష సాక్షి (1:14; 21:24లను చూడు). ఈ వాస్తవాలన్నీ అపొస్తలుడైన యోహానుకు సరిపోతాయి.[5]

యోహాను జీవితాన్ని గూర్చిన క్లుప్త వర్ణన యిక్కడ ఉంది. అతని పేరు – "యెహోవా కృపగలవాడైయున్నాడు" అని అర్థమిచ్చునట్టి హెబ్రీ పదానికి సంక్షిప్త రూపం. అతని తల్లిదండ్రులు జెబెదయ, సలోమి అనేవారు (మార్కు 1:19, 20; 16:1 [మార్కు 16:1ని మత్తయి 27:56తో పోల్చి చూడు]).[6] అతడు, అతని సహోదరుడైన యాకోబును చేపలు పట్టువారు (మార్కు 1:19, 20) – పేతురుతో పాలివారు (లూకా 5:10). యోహాను కుటుంబం సంపన్నతగలది. వారికి పనివారు ఉన్నారు (మార్కు 1:20), మరియు వారికి రాజకీయ సంబంధాలున్నాయి. (యోహాను ప్రధాన యాజకునికిని ఎరుకైనవాడై ఉండి, పేతురును, ప్రధాన యాజకుని యింటి ముంగిటిలోనికి ప్రవేశపెట్టగలిగాడు [యోహాను 18:15, 16].)

యోహాను 1:35–40లో, పేరు తెలియని యోహాను శిష్యుడు, అతడు బాప్తిస్మమిచ్చు యోహానును అనుసరించి ఉండవచ్చును. ఏదియేమైనా, తన శిష్యులలో ఒకనిగా ఉండడానికి ప్రభువైన యేసు అతని పిలిచాడు (మత్తయి 4:18–22). తరువాత పన్నెండు మంది అపొస్తలులలో అతడు ఒకడుగా ఎన్నికయ్యాడు (మత్తయి 10:2). అపొస్తలులందరిలో చిన్నవాడుగా అతనిని పరిగణించేవారు.[7]

యోహాను ప్రభువుతో ప్రత్యేకమైన అనుబంధాన్ని పొందాడు. అంతరంగ కూటమిలో అతడు ఒకడు (మార్కు 5:37–40: 9:2; 14:33). ప్రభురాత్రి భోజన సమయంలో అతనికి గౌరవప్రదమైన స్థానం ఇచ్చారు (యోహాను 13:23). ప్రభువు ప్రేమించిన శిష్యుడని అతడు తన్ను గూర్చి చెప్పుకున్నాడు (13:23; 19:26; 20:2; 21:7, 20).

ప్రభువు అతనిని పిలిచిన తొలి దినాల్లో యోహాను మండిపడే స్వభావంతో ఉండేవాడు (లూకా 9:49–56; మార్కు 3:17). అతని స్వభావ లక్షణాన్ని ప్రభువు సాధువుగా చేసి, మంచి పనులకు దానిని ఉపయోగించేలా చేశాడు (మార్కు 10:35–37). ఆయన మరణానికి ముందుగా, తన తల్లిని ప్రభువు యోహాను భద్రతకు అప్పగించాడు (యోహాను 19:25–27). చివరికి, యోహాను ప్రేమించు అపొస్తలుడుగా అందరికీ పరిచయమయ్యాడు (యోహాను మొదటి పత్రికలో దాదాపు ఏభైసార్లు "ప్రేమ" అనే పదం ఉపయోగింపబడింది).

సంఘం ఆరంభమైన తరువాత, అపొస్తలుల మధ్య యోహాను ముఖ్యమైన స్థానంలోనే ఉన్నాడు (అపొ. 3:1; 4:19; 8:14; గలతీ. 2:9, 10). దైవప్రేరేపితం కాని పారంపర్యంలో, అతని కడపటి పరిచర్య ఎఫెసులో చేసినట్టు చెప్పబడింది. రోములో హింస ఆరంభమైనప్పుడు, ఎఫెసునుండి ఏజియన్ సముద్రంలో ఉన్న పత్మాసు ద్వీపంలో పరవాసిగా చేయబడినట్టు ప్రకటన గ్రంథంనుండి మనం తెలిసికొన్నాం (ప్రకటన 1:9; 2:1లను చూడు).[8] ఆది క్రైస్తవ రచయితల ప్రకారం, దొమిషియన్ మరణించగా, యోహాను తిరిగి ఎఫెసునకు వచ్చునట్టు అనుమతి పొందాడు. మరణ పర్యంతం యోహాను అక్కడనే పని చేశాడు.[9] తాను ఎఫెసులో జీవిస్తుండగా, తన సువార్త రచనను, మూడు పత్రికలను (1, 2, మరియు 3, యోహాను పత్రికలు) వ్రాసియుండవచ్చు.

### రచనా కాలం

తక్కిన సువార్త రచనల తరువాతనే యోహాను తన రచనను రాసినట్టు ఆది క్రైస్తవ రచయితలు సూచిస్తారు. ముందుగా చెప్పినట్టే, "ఆసియాలోని ఎఫెసులో నివసిస్తుండగా," మత్తయి, మార్కు, లూకా రచనల తరువాతనే యోహాను తన సువార్త రచనను రాసినట్టు ఐరేనియస్ అన్నాడు.[10]

యోహాను ఈ సువార్త రచనను తరువాత కాలంలో ఎందుకు రాసి ఉంటాడు?[11] మిగతా రచయితలలోని కొరతను అతడు పూరించాలని రాసియుండవచ్చు. మత్తయి, మార్కు, లూకాలలో ఆధారభూతంగా లభించే సమాచారానికి అదనంగా విశ్వసనీయమైన సమాచారాలను అందించాలని అనుకొని ఉండవచ్చు.

తొలి రచనల తరువాత ఏర్పడిన తప్పుడు అభిప్రాయాలను ఎదుర్కొనడానికి కూడా అతడు దీనిని రాసి ఉండవచ్చు. యోహాను రచనలను మరియు 1 యోహానును పోల్చి చూస్తే ఈ విషయం తేటపడుతుంది.[12] యేసే క్రీస్తయి ఉన్నాడనే సత్యాన్ని అబద్ధ బోధకులు కాదన నారంభించారు (1 యోహాను 2:22). క్రీస్తు శరీరధారి కాలేదని వారు బోధింపసాగారు (2 యోహాను 7; 1 యోహాను 4:2 చూడు). భూమిమీద సంచరించిన యేసు ఎదురు చూడబడిన క్రీస్తు కాదని వారు అభిప్రాయపడ్డారు.[13] అందును బట్టి "వాక్యము [యేసు[14]] శరీరధారియై ... మన మధ్య నివసించెను" అనే దాన్ని యోహాను స్థిరపరచనారంభించాడు (యోహాను 1:14). "యేసు క్రీస్తయియున్నాడు" అనేది అతడు ప్రకటించగోరిన ఉద్దేశమైయుంది (20:31).

పై విషయాలను ఆలోచిస్తుంటే, మత్తయి, మార్కు, లూకాలు రాయబడి కొంత కాలం గడచిన పిమ్మటనే – కొన్ని దశాబ్దాలే జరిగిపోయి ఉండవచ్చు – కన్సర్వేటివ్ రచయితలలో అనేకులు యోహాను సువార్త రచనను క్రీ.శ. 90ల్లో ఉంచుతారు.[15]

### రచనోద్దేశం

మనం ముందుగా గుర్తించినట్టే, ఈ రచనకు విశేషించిన ప్రతిపాదించిన ఉద్దేశం ఉంది:

> మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యుల యెదుట చేసెను; అవి ఈ గ్రంథమందు వ్రాయబడియుండలేదు గాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను (20:30, 31).

యోహాను ఉద్దేశాన్ని దగ్గర దగ్గర సంబంధమున్న మూడు భాగాలుగా చేయవచ్చు:

(1) యేసు దేవత్వాన్ని స్థాపించడానికి యోహాను వ్రాశాడు: "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు." దేవుని "అద్వితీయ కుమారునిగా" అందరు యేసును ఎరుగవలెనని అతడు కోరాడు (3:16). యేసు దేవత్వము ప్రతి పేజీలోను బయలుపరచబడింది (1:1; 8:58; 10:30; 14:9; 20:28లను చూడు).[16] తన కలాన్ని యోహాను సిరాలో ముంచిన ప్రతిసారి, "నేను రాసే దీనివలన, యేసునందు విశ్వాసముంచునట్లు, దేవా మనుష్యులను తీసికొని రమ్ము" అనే ప్రార్థన అతడు చేసియుంటాడని చెప్పబడింది.[17]

ఇందుకు యోహాను యిచ్చిన ఒక రుజువు ప్రభువు చేసిన అద్భుతాలు. ఈ అద్భుతాలకు యోహాను పదము – "సూచక క్రియలు" (20:30; 2:11; 4:54; 6:2లను కూడా చూడు):[18] యేసు తనను గూర్చి చెప్పుకున్నవి సత్యమనడానికి ఆ సూచక క్రియలు దేవునివలన కలిగాయి (2:23; 3:2; 4:54; 6:14). యేసు చేసిన అద్భుతాలన్నింటిలో, యోహాను ఏడింటిని ఎన్నుకున్నాడు (2:1–11; 4:46–54; 5:1–9; 6:14 [26, 30 వచనాలను చూడు], 16–21; 9:1–41; 11:1–45). వాటిలో రెండు సినాప్టిక్స్‌లో కన్పిస్తాయి, మిగిలిన అయిదు యోహానుకే సొంతమౌతాయి. యోహాను ఏరి తీసికొన్నవాటిని గూర్చి మెర్రిల్ టెన్నీ యిలా అన్నాడు: "పరిస్థితులలోగాని నియమాల్లోగాని ఎక్కడ నరుడు తన ప్రభావాన్ని చూపలేడో ఖచ్చితంగా అక్కడే ఈ ఏడు అద్భుతాలు జరిగాయి. "నరుడు ఎక్కడ శక్తిహీనుడో అక్కడ తాను శక్తి సంపన్నుడై ఉన్నట్టు యేసు తనకు తానే నిరూపించుకున్నాడు ..."[19]

(2) యేసునందు విశ్వాసాన్ని కలిగించడానికి యోహాను రాశాడు: "మీరు నమ్మునట్లును." "నమ్మునట్లు" అనే పదం, ఆయా రూపాల్లో యోహాను రచనలో దాదాపు వందసార్లు కన్పిస్తుంది. "నేనే ఆయన (క్రీస్తు)నని విశ్వసించనియెడల మీరు మీ పాపములలో ఉండి చనిపోవుదురు" అని యేసు తన శ్రోతలకు తెలియజేశాడు (8:24బి).

"నమ్ముట" అంటే, మానసిక అంగీకారమని యోహాను భావింపలేదు. విశ్వసించడం, అంగీకరించడం అనే మాటలు 1:12లో పర్యాయ పదాలుగా వినియోగింపబడ్డాయి: "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను." యేసునందు విశ్వాసముంచడమంటే, ప్రశ్నించకుండ ఆయనను అంగీకరించడమే. 3:36లో, "విశ్వాసము," "విధేయత" అనేవాటిని యోహాను పర్యాయ పదాలుగా ఉపయోగించాడు: "కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవముగలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచియుండును," నిజమైన విశ్వాసము విధేయతలో దానంతట అది వ్యక్తమౌతుంది. 2:24లో "విశ్వాసము" అనే దాని గ్రీకు పదం "నమ్మిక"[20] అనే పదంగా తర్జుమా చేయబడింది. ఒకడు రక్షింప బడాలంటే, తనయందు కాక, యేసునందు, ఆయన బలియందు నమ్మికయుంచాలి.

(3) జనులు జీవము పొందునట్లు యోహాను వ్రాశాడు. "నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును." జీవమంటే, గాలి పీల్చి వదలడాన్ని గూర్చిగాని, భౌతిక ప్రాణ చలనాలను గూర్చిగాని యోహాను ఉద్దేశించలేదు. "తన రక్షణలో విశ్వాసికి బోధింపబడిన మొత్తమంతటిని" అతడు సూచిస్తున్నాడు.[21] యోహాను 17లోని, ప్రభువు చేసిన ప్రార్థనలో, "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము" అని ఆయన చెప్పాడు (17:3).

యోహాను రచనను "సార్వత్రిక సువార్త" అని పిలిచారు. యూదుల ఆచారాలను అతడు స్పష్టముగా వివరించాడు. (ఉదాహరణకు, 2:13; 4:9; 19:31లను చూడు). ఇందును బట్టి తాను ఉద్దేశించిన పాఠకులు తన స్వజాతిని దాటినట్టు సూచితమైంది. యోహాను సువార్త యొక్క సార్వత్రిక వర్తింపును బట్టి, అది తరచుగా ప్రత్యేకమైన చిన్న

పుస్తకంగా ముద్రించబడుతుంది. ఈ రూపంలో, లోకవ్యాప్తంగా అది పంపిణీ అవుతుంది. వర్తమాన సాహిత్యంలో ఇది మిక్కిలి ప్రచారమైన భాగంగా గుర్తించబడింది.

## రచనలోని విశేష లక్షణాలు

యోహాను సువార్తలోని పలు విశేషమైన లక్షణాలు యింతకు ముందుగానే యివ్వబడ్డాయి. దాని విశేష లక్షణాల్లో ఎక్కువ భాగం దాని ఉద్దేశంతో సంబంధం కలిగి ఉన్నాయి.

యోహానులోని ఏడు "సూచక క్రియలతో" పాటు, "నేనే" అని తన దేవత్వానికి సంబంధించి ఆయన చెప్పుకున్న ఏడు విశేషాలున్నాయి (6:35; 8:12, 58; 10:11; 11:25; 14:6; 15:1).[22]

సినాప్టిక్స్ చేసినట్టు, ప్రభువు యొక్క అభ్యాస సంబంధమైన సందేశాలను నొక్కి చెప్పడానికి బదులు, ఆయన స్వభావాన్ని గూర్చియు, ఆయన పనిని గూర్చియు లోతైన చర్చలను యోహాను రచన ప్రదర్శించింది.

ప్రభువు చేసిన బహిరంగ ప్రకటనల మీద కాక, ఆయన వ్యక్తిగతమైన, వ్యక్తులతో ఒంటరియైన, లేక రహస్యమైన చర్చలను – నీకొదేముతో (అధ్యాయం 3), సమరయ స్త్రీతో (అధ్యాయం 4) నిర్వచించిన వాటిని నొక్కి చెప్పాడు. కొన్ని విస్తరించినవి, కొన్ని క్లుప్తమైనవి – మొత్తం మీద ఇరవై యేడు ఇంటర్వ్యూలు యివ్వబడ్డాయి.

యోహాను రచనలో పలు విధములైన వ్యక్తుల శీల పరిశీలన జరిగింది – వారిలో ఎక్కువ మంది నీకొదేమువంటి మరుగునపడిన వ్యక్తులు (3:1–15; 7:50–52; 19:39), ఫిలిప్పు (1:43–46; 6:5–7; 14:8–11), తోమా (11:16; 14:5, 6; 20:24–29), మరియ, మార్తలు (11:1–40; 12:2–8), వీరిలో చేరినవారు. అనేక సందర్భాలలో, ఈ వ్యక్తులను చూపబడిన లేఖన భాగాలు వారి విశ్వాసపు ఎదుగుదలను సూచిస్తాయి.

సువార్త రచనలన్నీ, ప్రభువైన యేసు మరణము, సమాధి, పునరుత్థానాలను గురించి ఎక్కువగా నొక్కి పలుకుతాయి. అయితే, మిగిలినవాటిని మించి మరీ ఎక్కువగా యోహాను వీటిని నొక్కి పలికాడు. సిలువ మరణానికి సంబంధించి ఈ రచనలో సగం భాగం చెప్పబడింది. "గడియ" అనే ఆ సమయంవైపుకు సమస్తం ముందుకు నెట్టుకుంటూ వెళ్లాయి (2:4; 4:21, 23; 5:25, 28; 7:30; 8:20; 12:23, 27; 13:1).

యోహాను రచనలోని ప్రత్యేకమైన యితర లక్షణాలను కూడా ప్రస్తావించవచ్చు: మార్పును కొత్త జన్మ అని పిలిచింది ఈ రచనయే (3:3, 5). ఈ చర్చనీయాంశాన్ని యోహాను తన మొదటి పత్రికలో కొనసాగించాడు (1 యోహాను 2:29; 3:9; 4:7; 5:1, 4, 18). అపొస్తలులను నడిపించడానికి పరిశుద్ధాత్మ వస్తాడన్న సంగతిని యితడు నొక్కి చెప్పాడు (14:16, 17, 26; 15:26; 16:13, 14).

## గ్రంథ విభజన

ప్రభువు చేసిన ప్రారంభ పరిచర్యను నొక్కి చెప్పడం యోహానుగారి ప్రత్యేకతయై ఉంది. "గొప్ప గలిలయ పరిచర్య" అనే విషయంలో సినాప్టిక్ రచనలు వేగంగా వెళ్లాయి.

అయితే యూదయ యెరూషలేములోని ప్రభువు చేసిన ఆరంభ పరిచర్యను గూర్చి యోహాను వివరిస్తాడు. తన గలిలయ పరిచర్య కాలంలో సయితం ప్రభువు యెరూషలేముకు వచ్చి వెళ్లిన సంగతిని కూడా యోహాను దాఖలు చేశాడు. ఇలా నొక్కి చెప్పడానికి ప్రతిఫలంగా, యోహాను మూడు (నాలుగు కావచ్చు) పస్కా పండుగలను నొక్కి చెప్పుతాడు (2:13; 6:4; 11:55–57; 5:1?).[23] యోహాను సువార్త యొక్క ఏ సంక్షిప్త వర్ణనయైనను, ప్రభువు మనస్సు యెరూషలేములో జరుగనున్న పనిమీద నిమగ్నమైనట్టు తెలుపుతుంది.

13నుండి 17 అధ్యాయాలవరకు ప్రభువు తన శిష్యులతో బోధించుతూ గడిపిన సమాచారం దీర్ఘంగా ఉన్నందున, అనేక సంక్షిప్త వర్ణనలు యోహాను సువార్తను మూడు భాగాలుగా విడగొడతాయి: (1) ప్రభువు చేసిన బహిరంగ పరిచర్య (1:19–12:50); (2) ప్రభువు యొక్క బహిరంగము కాని పరిచర్య (13:1–17:26); (3) ప్రభువు యొక్క సార్వత్రిక పరిచర్య (ఆయన మరణము, సమాధి, పునరుత్థానం) (18:1–21:25). ప్రభువు చేసిన బహిరంగ పరిచర్యను, తన ముఖ్య పాయింట్లకొరకు "C" ని ఉపయోగించాడు.[24] తన సంక్షిప్త వర్ణనను తయారు చేయడానికి షెకెల్ ఫోర్డ్ టెన్నీ యొక్క కీలక పదాలను ఉనియోగించుకున్నాడు. తొలి పలుకు (1:1–18); యేసు చెప్పుకున్నవాటిని ఆలోచించుట (1:19–4:54). యూదులతో వాగ్వాదం (5:1–6:71); యూదులతో సంఘర్షణ (7:1–11:53); క్రీస్తు చెప్పుకున్న విషయాలమీద విజృంభణ (11:54–12:36); శిష్యులతో సంభాషణ (12:37–17:26); ప్రభువు పని ముగింపు (18:1–20:31); తుది పలుకు (21:1–25).[25]

యోహాను సువార్తలో సంగం కంటె పైన క్రీస్తు మరణానికి కేంద్రంగా ఉన్నదాన్ని నొక్కి పలకడానికి నా సంక్షిప్త వర్ణనలో, నేను రెండు ప్రధాన భాగాలుగా విభజించాను: (1) ప్రభువు చేసిన సాధారణ పరిచర్య మరియు (2) ఆయన పరిచర్యలో చివరి వారం – ఆయన మరణం గూర్చి తర్కించాను. మొదటి ప్రధాన భాగం యెరూషలేముకు యూదయకు ఆయన ప్రయాణాన్ని సూచిస్తుంది. రెండవ ప్రధాన భాగంలో రెండు ముఖ్య భాగాలున్నాయి: (1) 13నుండి 17వరకు ప్రభువు తన శిష్యులతో పలికిన చివరి పలుకులున్నాయి. (2) సిలువకు నడిపించే యితర సంఘటనలు.

సూచనలు

[1]"యేసు ప్రేమించిన శిష్యుడు" దీర్ఘకాలం బ్రదుకుతాడని 20నుండి 23 వచనాలు సూచిస్తాయి. సహజ సిద్ధమైన మరణం పొందిన ఒక అపొస్తలుడు యోహానని దైవప్రేరేపితం కాని పారంపర్యం చెప్పుతున్నందున, ఈ రచనను యోహాను రాశాడనడానికి యిది పరోక్షమైన రుజువుగా ఉంది. [2]పేపియస్ రచనలోని అస్పష్టమైన రిఫరెన్సును చూచి, అపొస్తలుడైన యోహాను నాల్గవ సువార్త రచనలు రాయలేదని చెప్పడానికి పూనుకున్నారు. అయితే యీ రచన అపొస్తలుడైన యోహాను వ్రాయలేదని పేపియస్ అన్నట్టుగాని, నమ్మినట్టుగాని నమ్మదగిన ఏ ఆధారమూ లేదు. [3]Irenaeus, *Against Heresies* 3.1.1. [4]దీని విషయమై వివరాలతో కూడిన చర్చ డాన్ షెకెల్‌పోర్డ్‌లో కన్పిస్తుంది. "John," New Testament Survey, ed. Don Shackelford (Searcy, Ark.: Harding University, 1987), 151-53. [5]ఇవి, యింకను రచయితను గూర్చిన యితర వివరములు ఏ యితర రచయితకు సరిపోవని మెర్రిల్ టెన్నీ కూడా గుర్తించాడు. (Merrill

C. Tenney, New Testament Survey, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1961), 187. [6]యేసు తల్లియు సలోమియు బంధువులని కొందరు తలంచుతారు (మార్కు 15:40; మరియు యోహాను 19:25లను పోల్చి చూడు). అలాగైయున్నట్టయితే ప్రభువైన యేసును యోహానును అక్కచెల్లి పిల్లలైయుంటారు. తన తల్లిని యోహాను పోషణకు ప్రభువు ఎందుకు అప్పగించాడో యిది వివరిస్తుంది. [7]ఈలాటి తీర్మానానికి ఒక కారణమేమంటే, పేతురుకంటె అతడు ముందుగా పరుగెత్తగలిగాడు (యోహాను 20:4). రెండవదేమంటే, తక్కిన అపొస్తలులకంటెను అతడు దీర్ఘ సంవత్సరాలు బ్రతికాడు. తాను ప్రభువును వెంబడించడానికి పిలువబడినప్పుడు, అతని వయస్సు 25 సంవత్సరాలని కొందరు అంచనా వేశారు. [8]ప్రకటన రచనపై ట్రూత్ ఫర్ టుడే వారి ఆంగ్ల ప్రచురణను (Feb. 1999) చూడు. అందులోని "యోహాను మరియు పత్మాసు" పై ఉన్న సూచనలను చూడు. [9](దైవప్రేరేపితంకాని) ఒక ఆరంభ రచయిత ప్రకారం, యోహాను హతసాక్షు డయ్యాడు. అయితే వృద్ధాప్యమందు అతడు ఎఫెసులో కాలం చేశాడని ఎక్కువమంది రచయితలంటారు. [10]Irenaeus, *Against Heresies* 3.1.1.

[11]అది దేవుని చిత్తమైనందునను, పరిశుద్ధాత్మ అతని ప్రేరేపించినందునను యోహాను ఈ రచనకు పూనుకున్నట్టు చిట్టచివరిగా మనం గ్రహించాలి. [12]యోహాను సువార్తకును 1 యోహాను పత్రికకును దగ్గర సంబంధం ఉంది. ఉదాహరణకు, వాటి ప్రారంభపు మాటలను పోల్చి చూడు (యోహాను 1:1, 2, 4; 1 యోహాను 1:1–3). [13]జ్ఞానతత్వ వాదులపై వివరణకు "ప్రకటన, 2" (ఆంగ్ల సంచికను), "బైబిలు చరిత్ర యొక్క సంక్షిప్త వర్ణన"ను చూడు. [14]యోహాను యేసును గూర్చి చూపుతున్నట్టు సందర్భం చూపుతుంది. [15]రెండవ శతాబ్దంలో రాసిన అనామకుడైన మరొక రచయితకు ఈ పుస్తకాన్ని లిబరల్ పండితులు ఆరోపించారు. అయితే, క్రొత్త నిబంధన యొక్క పేపిరస్ తునిగిపోయిన ముక్క యోహాను 18:31–33, 37, 38ను కలిగియున్నది. రెండవ శతాబ్దంలోని తొలి భాగంలో అది ఐగుప్తులో ప్రచారంలో వున్నదానిలో భాగంగా ఉంది. అది క్రీ.శ. 125 కాలానికి చెందినట్టు సూచింపబడింది. గనుక దాని రచన మొదటి శతాబ్దంలోనే జరిగి ఉండాలని తేలింది. [16]ఇవి యోహానులో యింకా యితర లేఖన భాగాలు యేసు దేవత్వానికి ఎలా సంబంధం కలిగియుంటాయో, "క్రీస్తు జీవితం" అనే పరంపరలను చూడు. [17]తెలియబడని రచయిత ఎరిక్ హేడెన్‌చే కోట్ చేయబడ్డాడు – Eric W. Hayden, *Preaching Through the Bible* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1964), 193. [18]బైబిలు అద్భుతాలు – "అద్భుతములు, సూచక క్రియలు, మహత్కార్యములు" అని పిలువబడ్డాయి (మత్తయి 11:20; మార్కు 16:20; యోహాను 4:48). సంభవం యొక్క మానవాతీత శక్తిని వ్యక్తపరచుతుంది "మహత్కార్యం" మహత్కార్యాన్ని చూచినవారిమీద కనుపరచే ప్రభావం అద్భుతం. సూచక క్రియ అంటే మహత్కార్య ఉద్దేశాన్ని సూచించేది. యూదులు సూచక క్రియను అడుగుతున్నారు (మత్తయి 12:38; 16:1; 1 కొరింథీ. 1:22లను కూడా చూడు). [19]Tenney, 190. [20]"అప్పగించు" అనే పద రూపాలను NASB, NIV ఉపయోగించాయి. "ఆయన తన్ను వారి వశము చేసికొనలేదు" అని Amplified Bible అంది.

[21]Tenney, 190-91. [22]ఈ వరుసలోని పాఠాలలో "నేనే" అనే ప్రతి ఒక్కదాని ప్రాముఖ్యతను చర్చిస్తాం. [23]ఈ నాలుగు రిఫరెన్సుల మీద ప్రభువు పరిచర్య కాలాన్ని గూర్చి ఊహించారు. "క్రీస్తు వ్యక్తిగతమైన పరిచర్య ఎంత కాలం కొనసాగింది?" అనే సహాయక వ్యాసంలో ఈ సంగతిని చూడు. ఆ లేఖన భాగాలు ఈ చర్చలో ప్రముఖ పాత్రను వహిస్తాయి. అందువలన అవి ప్రత్యేకంగా గుర్తించబడ్డాయి. [24]Tenney, 192. [25]Shackelford, 153-55.

## యోహాను సువార్త సంక్షిప్త వర్ణన

**పరిచయం (తొలి పలుకు) (1:1-18).**

A. యేసు విశిష్టత (1-5, 14, 16-18 వచనాలు చూడు).

B. బాప్తిస్మమిచ్చు యోహాను సాక్ష్యం (6-8, 15 వచనాలు చూడు).

**I.** దేవుని కుమారుని పరిచర్య: మూడు సంవత్సరాల సిద్ధపాటు (1:19-11:57).

- A. ఆయన పరిచర్య ప్రారంభము (1:19-2:12).
  - 1. ఆయన తొలి శిష్యులు (1:19-51).
    - a. సాక్ష్యం: "ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల!" యేసు బాప్తిస్మమునకు సూచన.
    - b. శిష్యులు: అంద్రెయ, పేతురు, ఫిలిప్పు, నతనియేలు (మరియు యోహాను?).
  - 2. ఆయన చేసిన తొలి అద్భుతం (2:1-11).
  - 3. కపెర్నహూమునకు ఆయన చేసిన తొలి ప్రయాణం (2:12).
- B. ఆయన తొలి యూదయ పరిచర్య (2:13-3:36).
  - 1. యెరూషలేముకు పస్కా (తొలి పస్కా తన పరిచర్యలో) (2:13).
  - 2. యెరూషలేములో (2:14-3:21).
    - a. రూకలమ్మువారిని వెళ్లగొట్టుట (2:14-17).
    - b. పునరుత్థానంపై ఉపదేశం (2:18-22).
    - c. అద్భుతములు చేయుట (2:23-25).
    - d. నీకొదేముకు ఉపదేశం (3:1-21). క్రొత్త జన్మ సవాలు.
  - 3. యూదయలో (3:22-36).
    - a. యేసు, ఆయన శిష్యుల విజయం (3:22; 4:1 కూడా చూడు).
    - b. యోహాను శిష్యుల అసూయ (3:23-36).
- C. గలిలయ, యూదయ, వేరు చోట్ల ఆయన పరిచర్య (4:1-11:54).
  - 1. గలిలయ మార్గములో (4:1-45).
    - a. ప్రయాణం ఆరంభమయ్యింది (4:1-3).
    - b. ప్రయాణంలో అంతరాయం: బావి వద్ద సమరయ స్త్రీ (4:4-42).
    - c. ప్రయాణం పూర్తి అయ్యింది (4:43-45).
  - 2. గలిలయలో: అధికారి కుమారుని బాగుచేయుట (4:46-54).
  - 3. పండుగకు యెరూషలేముకు తిరుగు ప్రయాణం (రెండవ పండగ - పస్కా?) (5:1-47).
    - a. కోనేటి వద్ద రోగిని బాగుచేయుట - మరియు వ్యతిరేకత (5:1-17).
    - b. దేవునితో సమానం అని చెప్పుకొనుట - సాక్షులు (5:18-47).

        (1) యోహాను సాక్ష్యము.
        (2) యేసు చేసిన అద్భుతముల సాక్ష్యము.
        (3) దేవుని సాక్ష్యము.
        (4) లేఖనముల సాక్ష్యము.

4. గలిలయకు తిరిగి వచ్చుట (6:1-71):
    a. 5000 మందికి ఆహారము పెట్టుట - జనులు ఆయనను రాజుగా చేయగోరుట (6:1-15). (6:4లో పస్కా ప్రస్తావించబడింది - మూడవదా?)
    b. నీటిమీద నడచుట - జనులు ఆశ్చర్యపడ్డారు (6:16-25).
    c. జీవాహారముపై ఉపదేశం; జనులు యేసును విడిచిపెట్టారు (6:26-71).
        (1) అనేకులు విడిచి వెళ్లారు (66 వ.).
        (2) కొద్దిమంది నిలిచియున్నారు (67, 68 వచనాలు).
        (3) ఒకడు అప్పగింపనైయున్నాడు (64, 70, 71 వచనాలు).

5. పర్ణశాల పండుగకు యెరూషలేము (7:1-10:21).
    a. పండుగకు వెళ్లుట, తన సహోదరుల అవిశ్వాసం (7:1-13).
    b. పండుగలో బోధించుట, జీవజలమును గూర్చిన బోధ; తన శ్రోతల అనిశ్చయత (7:14-53).
    c. పండుగలో ఎదిరించబడుట - వ్యభిచారమందు పట్టబడిన స్త్రీ యెడల చూపినట్టి కనికరముతో కూడిన హృదయం (8:1-11).
    d. పండుగలో విస్తరించి బోధించుట - తన శత్రువుల వ్యతిరేకత (8:12-59).
    e. పండుగలో స్వస్థపరచుట - పుట్టు గుడ్డివాని బాగుచేయుట - ఆయన శత్రువుల కలవరం (9:1-41).
    f. మంచి గొఱ్ఱెల కాపరిని గూర్చిన బోధ - ఆయన శ్రోతల తబ్బిబ్బు (10:1-21).

6. యూదయలో ఆలయ ప్రతిష్ఠ పండుగలో (10:22-42).
    a యెరూషలేములో బోధ - అవిశ్వాసము (10:22-39).
    b. యొర్దానును దాటి (పెరియాకు) వెళ్లుట - విశ్వాసం (10:40-42).

7. (యెరూషలేము సమీపమున) బేతనియకు - స్నేహితులకు సహాయం 11:1-46).
    a. అవసరమైన మనవి (11:1-17).
    b. ఒప్పింపజేయు పునరుత్థానం (11:18-45).
    c. ఎదురు చూడదగిన ప్రతిచర్య (11:46-53).

8. యూదయ ఉత్తర భాగానికి (ఎఫ్రాయీముకు) వెళ్లుట (11:54).

D. ఆయన పరిచర్య ముగింపునకు చేరుట: చివరి పస్కా (నాల్గవదా?) (11:55–67).

**II.** దేవుని కుమారుని పని: చివరి వారం (12:1–20:29).

A. యేసు యెరూషలేమునకు వెళ్లుట (12:1–50).
   1. బేతనియలో అత్తరు పూయుట (12:1–11).
   2. విజయోత్సవంతో యెరూషలేములో ప్రవేశం (12:12–19).
   3. యెరూషలేములో బోధించుట (12:20–50).

B. యేసు తన శిష్యులతో (13:1–17:26).
   1. చివరి రాత్రి భోజనం (13:1–38).
      a. కాళ్లు కడుగుట.
      b. అప్పగించువాని సూచించుట.
   2. గొప్ప వీడ్కోలు ప్రసంగం (14:1–16:33).
      a. ఆయన మరణం.
      b. ద్రాక్షావల్లి, తీగెలు.
      c. పరిశుద్ధాత్మ యొక్క రాక.
   3. ఏకత్వం కొరకు ప్రార్థన (17:1–26).

C. సిలువపై యేసు (18:1–19:42).
   1. ఆయనకు తీర్పు (18:1–19:15).
      a. యూదాచే అప్పగింపబడ్డాడు (18:1–11).
      b. అన్నా, కయపలచే తీర్పు (18:12–24).
      c. పేతురు ఎరుగనన్నాడు (18:25–27).
      d. పిలాతుచే తీర్పు తీర్చబడ్డాడు (18:28–40).
      e. సైనికులచే కొట్టబడ్డాడు (19:1–15).
   2. ఆయన సిలువ మరణం (19:16–30).
   3. ఆయన సమాధి (19:31–42).

D. మృతులలోనుండి యేసు లేపబడ్డాడు! (20:1–29).
   1. మగ్దలేనే మరియకు పునరుత్థాన ప్రత్యక్షత (20:1–8).
   2. ఆయన శిష్యులకు పునరుత్థాన ప్రత్యక్షతలు (20:19–29).

**ముగింపు (20:30–21:25).**

A. ఉద్దేశం ప్రతిపాదన (20:30, 31).

B. పేతురుకు ప్రత్యేకమైన పాఠం (గలిలయ సముద్రము వద్ద పునరుత్థాన ప్రత్యక్షత) (21:1–17).

C. రచయితను గూర్చిన ప్రతిపాదన (21:18–24).

D. క్రీస్తు జీవితాన్ని గూర్చిన కడపటి ప్రతిపాదన (21:25).